ప్రజా కలం

26 Apr 2025 - Page 2

న్న ప్రతి భారతీయుడు తీవ్రంగా

తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ సంఘీభావంగా టికెఆర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థుల తో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ

## మహేశ్వరం మాజీ శాసనసభ్యుడు కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి




మహేశ్వరం, ఏప్రిల్ 25, (ప్రజా కలం) మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లో తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజుల క్రితం కాశ్మీర్ పహాల్గాం మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపినందుకు ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ సంఘీభావంగా తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు తో కలిసి కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న మహేశ్వరం మాజీ శాసనసభ్యులు కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ తీగల హరినాథ్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, రెడ్డి ఏవో నరసింహారెడ్డి, అధ్యాపకులు ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళవారం రోజున ఉగ్రవాదులు పాశవికంగా కాల్పులు జరిపి అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాచికానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది మానవాళిపై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తీగల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆంధ్రప్రభ

# అమాయక ప్రజలను చంపడం ఉగ్రవాదుల పైశాచికానికి నిదర్శనం

- ఉగ్రవాదులను ఉరితీయాలి
- మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి




కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం అర్బన్, ఏప్రిల్ 25 (ఆంధ్రప్రభ) : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజుల క్రితం కాశ్మీర్ పహల్గాం మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపినందుకు ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ సంఘీభావంగా తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న మహేశ్వరం మాజీ శాసనసభ్యులు కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి కళాశాల సెక్రటరీ తీగల హరినాథ్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి రెడ్డి , ఏవో నరసింహారెడ్డి అధ్యాపకులు హాజరయ్యారు ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మంగళవారం రోజున ఉగ్రవాదులు పాశవికంగా కాల్పులు జరిపి అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాచికానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది మానవాళిపై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని తీగల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
www.samajikatelanganadaily.com
సామాజిక తెలంగాణ
Circulated to Hyderabad
చీఫ్ ఎడిటర్ పాలిల వెంకటరమణ
మా గళం ప్రజల కోసం
26 Apr 2025 - Page 6

# పహల్గాం మృత వీరులకు నివాళులు.




**మహేశ్వరం, ఏప్రిల్ 25, సామాజిక తెలంగాణ న్యూస్ ప్రతినిధి:**
మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కాశ్మీర్ పహల్గాం మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపినందుకు ఉగ్రవాద ఘటనను నిరసిస్తూ సంఘీభావంగా తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీలో మహేశ్వరం మాజీ శాసనసభ్యులు, కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం రోజున ఉగ్రవాదులు పాశవికంగా కాల్పులు జరిపి అమాయక ప్రజలను దారుణంగా చంపడం ఉగ్రవాదుల పైశాచికానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది మానవాళిపై జరిగిన దాడి అని ఇలాంటి దాడులు తిరిగి పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం భద్రతా లోపం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. చనిపోయిన మృతులకు సంతాపం తెలియజేస్తూ ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ తీగల హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్ నాథ్ రెడ్డి, ఏవో నరసింహారెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.